**Press Release**

1. సుబ్రత భట్టాచార్య కి ప్రతిగా  సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ( CA నం. 13301/2015) కేసులో మరియు ఇతర సంబంధిత విషయాల లో భారతదేశ గౌరవనీయమైన సుప్రీం కోర్ట్ (ఇకపై **'కోర్ట్'** గా సూచించబడుతుంది) ఫిబ్రవరి 02, 2016 న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తరువు ప్రకారం, ఇతర విషయాలుగా  PACL లిమిటెడ్ (ఇక నుండి **'PACL'** / **'కంపెనీ'** గా సూచించబడుతుంది) కొనుగోలు చేసిన భూములను విక్రయించేందుకు భారతదేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి అయిన ఆర్.ఎం.లోధా అధ్యక్షతన ఒక కమిటీ  (ఇక నుండి  **'కమిటీ'** గా సూచించబడుతుంది) ఏర్పాటు చేయమని సెబీని ఆదేశించడం  జరిగినది.  వాటి  అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం  ఈ కంపెనీలో తమ నిధులను పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించబడుతుంది.

2. తదనుగుణంగా PACL లిమిటెడ్ కొనుగోలు చేసిన భూములను విక్రయించేందుకు సెబీ భారతదేశ  మాజీ ప్రధాన న్యాయమూర్తి అయిన ఆర్.ఎం.లోధా అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చే సింది, వాటి  అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం ఈ కంపెనీలో తమ నిధులను పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించబడుతుంది.

3. తన ఆదేశాన్ని ముందుకు తీసుకువెళుతూ, ఇప్పటి వరకు పొందిన ఆదా యంతో PACL యొక్క పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించాల్సిన ప్రక్రియను ప్రారంభించాలని కమిటీ నిర్ణయించింది. దానిలో భాగంగా ముందు, PACL తో పెట్టుబడి పెట్టిన అత్యధిక  మొత్తం (ప్రిన్సిపల్) రూ.2,500 వరకు ఉన్న పెట్టుబడిదారుల నుండి దావాలు అందుకోవాలని కమిటీ నిర్ణయించింది. ప్రతి  దావా కోరుతున్న పెట్టుబడిదారునికి 2,500 రూపాయల తిరిగి చెల్లింపు ఇవ్వాలని లేదా మరియు కమిటీ వద్ద ఉన్న నిధుల సంఖ్య మరియు అందుకున్న దావాల సంఖ్యను పరిగణనలోకి తీసుకున్న తర్వాత దామాషా ఆధారంగా చెల్లింపు అమలు చేయబడుతుందని స్పష్టం చేయబడింది.

4. పై విషయాలకి  అనుగుణం గా,  PACL  తో  ఉన్న  అత్యధిక పెట్టుబడి  మొత్తం ( ప్రిన్సిపల్)  రూ.  2,500  గా  (ఒక్కో పెట్టుబడిదారుడికి) ఉన్నప్పుడు, అటువంటి పెట్టుబడిదారులు మాత్రమే క్రింది వివరాలను 562632 కి ఒక SMS ద్వారా పంపవలసిందిగా లేదా http://sebicommitteepaclrefund.com/ వెబ్  సైట్ లో  వాటిని పొందుపరచవలసినదిగా (upload)  సూచించారు:
   - PACL సర్టిఫికెట్ ప్రకారం పెట్టుబడిదారు పేరు,
   - దావా మొత్తం (రూపాయలలో),
   - హక్కుదారు యొక్క మొబైల్ నంబరు,
   - PACL స్కీమ్ చెల్లింపు నమోదు సంఖ్య,
   - PACL సర్టిఫికేట్ యొక్క స్కాన్ చేయబడిన కాపీ,
   - ఆధార్ / పాన్ సంఖ్య,
   - బ్యాంక్ ఖాతా సంఖ్య మరియు IFSC కోడ్,
   - PACL ద్వారా దావా కోరుతున్న  పెట్టుబడిదారునికి భూమి కేటాయించబడిందా లేదా,

- పాన్ కార్డు / ఆధార్ కార్డు యొక్క స్కాన్ చేయబడిన కాపీ, మరియు
- గత మూడు లావాదేవీలను చూపించే తాజా బ్యాంక్ స్టేట్ మెంట్ యొక్క స్కాన్ చేసిన నకలు. (దరఖాస్తుదారులు తాము ఎక్కించిన తాజా బ్యాంక్ స్టేట్మెంట్ లో వారి పేరు, చిరునామా, బ్యాంకు ఖాతా సంఖ్య మరియు IFSC కోడ్ స్పష్టంగా ఉండాలి)

ఈ విషయంలో, దావా దరఖాస్తు పూర్తి చేసే ప్రక్రియ ఒక డెమో వీడియో రూపంలో http://sebicommitteepaclrefund.com/ వెబ్సైట్ లో ఉంచబడినది మరియు అటువంటి దరఖాస్తు పూర్తి చేయడానికి ముందు దానిని చూడవచ్చు. దావా చెల్లింపు కోసం మరియు వారి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవటానికి పెట్టుబడిదారులు <044-395-71985> ని కూడా కాల్ చేయవచ్చు.

5. పైన పేర్కొన్న పారా 4 లో కోరినట్లు మాత్రమే మరియు ఖచ్చితంగా పేర్కొన్న పద్ధతిలో మాత్రమే మరియు మరే ఇతర పద్ధతిలో కాకుండా, అటువంటి సమాచారాన్ని మాత్రమే పంపమని పెట్టుబడిదారులకు సూచించబడింది. కమిటీ నుండి నిర్దేశిత ఆదేశాలు అందు కుంటే మాత్రమే పెట్టుబడిదారులు వారి అసలు PACL రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లను ఇవ్వవలసినదిగా పెట్టుబడిదారులను మరింత హెచ్చరించారు.

6. దావా దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరు తేదీ **ఫిబ్రవరి 28, 2018.**

XXXXXX